

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 7, ఆగస్టు 2025

4 పేజీలు




ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే

## ప్రతి అర్జీని గడువులోగా సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలి

**రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.**

**మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి**

**పౌరులకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి**

**కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





చిత్తూరు, ఆగస్టు 6 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు,తాహసిల్దార్లు,మండల తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (%ూ+=ూ%) అర్జీలు పరిష్కారంపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, డిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్నరేంద్ర పాడెల్, డీఎఫ్ఓ ధరణి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. (%ూ+=ూ%) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కార%శీ% చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధాన%శీ%గా విని సంతృప్త స్థాయిలో పరిష్కార%శీ% చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారంచూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి. ప్రభుత్వం ఏర్పాటు నుండి 15.6.24 నుండి 6.8.25 తేదీ వరకు 59500 వినతల స్వీకరించడం జరిగిందని తెలిపారు. కోర్టు కేసులకు వెంటనే కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, రెవెన్యూ, రీ సర్వే, పోలీసు శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలోవినతలు అందజేశారని తెలిపారు, మండలాలప్రత్యేకఅధికారులు, క్షేత్రస్థాయిలోపర్యటించి,మండలాల్లోఅంగన్వాడికేంద్రాలు,ప్రభుతా స్పుపత్రులు, పాఠశాలలు, వివిధ సంక్షేమ వసతి గృహాలు తనిఖీలు చేసి సమస్యలను గుర్తించాలని తెలిపారు, అలాగే వివిధ అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయో పరిశీలించినివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, చదువుకొని ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ఉచితంగా 5000 రూపాయలు ఖర్చు చేస్తుందని తెలిపారు, మండలాల విద్యాశాఖ అధికారులు, ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం ఎలా అమలు చేస్తున్నారు పరిశీలించాలని తెలిపారు, జిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడీలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తల కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఫైల్ నిర్వహించాలని ఆదేశించారుప్రతికార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఫైల్ ఎన్ని పరిష్కరించాడు ఎన్ని ఫైల్ పెండింగ్ లో ఉన్నాయో, సీనియర్ అసిస్టెంట్ దగ్గర ఫైల్స్ ఎన్ని ఉన్నాయి, పెండింగ్ ఫైల్స్ ఎన్ని ఉన్నాయి తపాలా బట్వాడాఎలానిర్వహించారుప్రొఫార్మాలో నాకు నివేదికలు ఆయా శాఖలు హెచ్వోడీలు అందజేయాలని ఆదేశించారు. కార్యాలయాలను హెచ్ ఓ డి లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు, మీ శాఖల పైన మీకు మంచి పట్టు ఉండాలని ఆదేశించారు, ప్రతి బుధవారం పై కార్యక్రమం పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ప్రజలు ప్రభుత్వ కార్యాలయానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు అర్జీదారని సమస్యను ఓపిగవిని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు తదితరులు పాల్గొన్నారు.



## బి జె పి ఈస్ట్ మండలం నూతన కమిటీ ఎన్నిక

**ఆదం అనిల్ కుమార్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా వి. వెంకటకృష్ణ**

తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్ : తిరుపతి భారతీయ జనతా పార్టీ ఈస్ట్ మండలం నూతన అధ్యక్షుని ఎన్నిక స్థానిక ఎస్ ఎస్ కిడ్స్ ప్లే అండ్ ఫంక్షన్ హాల్లో జరిగినది. అధ్యక్షునిగా ఆదం అనిల్ కుమార్ రెడ్డి,జనరల్ సెక్రటరీగా వి. వెంకటకృష్ణ మరియు సతీష్ కి మరియు మండల కమిటీ ఏర్పాటు త్వరలో పూర్తి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాబోవు 12వ తేదీ నూతన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ విచ్చేస్తున్న సందర్భంగా తిరుపతి రూరల్ మండలం నుండి బిజెపి కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముని సుబ్రహ్మణ్యం రాష్ట్ర అధికార ప్రతినిధి టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల కుప్పం శేఖర్ మాజీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ చంద్ర రెడ్డి మరియు సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నవీన్ రాయల్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

**డి.ఎస్.పి నరసింహమూర్తి**

శ్రీకాళహస్తి, ఆగస్టు 6, మనం న్యూస్:వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొనిమండపాలు, పందిళ్ల ఏర్పాటు కోసం తప్పనిసరిగా పోలీసులఅనుమతి తీసుకోవాలని డీఎస్పీ నర్సింహా మూర్తి స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం విలేకరుల సమావేశం లో నియమ నిబంధనలు తెలియజేశారు. పట్టణంలో 30 యాక్ట్ అమల్లో ఉందని సభలు సమావేశాలు నిర్వహించడానికి పోలీసుల అనుమతి తప్పనిసరి అని తెలియజేశారు,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయకుడి విగ్రహాలను ఏర్పాటు చేసిన మండపాల వద్ద భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు కూడా అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు.మండే స్వభావం కలిగిన వస్తువులను ప్రతిమల దగ్గర ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీజే సౌండ్ సిస్టమ్, లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలను చందాల పేరిట వేధించితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, ఈ సమావేశంలో ఒకటో పట్టణ సీఐ గోపి, తొట్టంబేడు సిఐ తిమ్మయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## అమ్మా.. చాముండేశ్వరీ.. చెవిరెడ్డిని కాపాడు తల్లీ..!

**కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ఆర్సీపీ నేతలు**



తిరుపతి రూరల్, ఆగస్టు 06 (మనం న్యూస్) "అమ్మా.. శక్తి చాముండేశ్వరీ.. అక్రమ కేసులో జైలుకు వెళ్లిన చెవిరెడ్డిని కాపాడు తల్లీ.. ఆయనను అక్రమంగా నిర్బంధించి 50 రోజులు గడిచింది.. ఆయన ఆరోగ్యం కాపాడి త్వరగా బయటకు వచ్చేలా అనుగ్రహించు.. తల్లీ" అంటూ చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టి ప్రార్థించారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట సమీపంలోని శ్రీశక్తి చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం చెవిరెడ్డి భాస్కర్ రెడ్ పేరిట అర్చన చేయించి అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు అమ్మవారికి 216 కొబ్బరికాయలు కొట్టి తమ నాయకుడు చెవిరెడ్డి త్వరగా బయటకు రావాలని ప్రార్థించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. జగన్మోహన్రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. సీఎం.. డౌన్.. డౌన్.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ తప్పుడు కేసులో చెవిరెడ్డిని నిర్బంధించి 50 రోజులు గడిచిపోయాయని, ఆయన ఆరోగ్యం బాగుండాలని, అక్రమ కేసులో ఆయనకు త్వరగా బెయిల్ రావాలని అమ్మవారిని ప్రార్థించామన్నారు. కలం, మతం, పార్టీ, ప్రాంతం అన్న బేధాలు లేకుండా అందరికీ మంచి చేసిన చెవిరెడ్డిని జైలు గోడలు మధ్యన బంధించడం దుర్మార్గమన్నారు. చెవిరెడ్డి వంటి నాయకుడు ఈ రాష్ట్రంలో లేరన్న నిజం ఆయన గురించి బాగా తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకునే మనస్సున్న నాయకుడు చెవిరెడ్డి మాత్రమేనన్న నిజం ఈ నియోజకవర్గంలో ఎవ్వరిని అడిగినా చెబుతారన్నారు. చెవిరెడ్డిని తప్పుడు కేసులో ఇరికించి జైలు గోడలు మధ్యన బంధించినంత మాత్రాన ఆయన పేరును జనం మరువరన్న విషయం కూటమి పెద్దలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. చెవిరెడ్డిని విడుదల చేసేంత వరకు తాము పోరాడుతూనే ఉంటామని, ఈ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డిపై పెట్టిన అక్రమ కేసును వివరించి కూటమి పెద్దల కుట్రలు బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవ రెడ్డి, నల్లందుల సుధాకర్ రెడ్డి, ఆర్సీపురం జడ్పీటీసీ ఢిల్లీ రాణి, భానుకుమార్ రెడ్డి, దామినేటి కేశవులు, చిలమంద మునిక్రిష్ణ, చిన్ని యాదవ్, కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, సింహాల మోహన్, నాగార్జున రెడ్డి, హేమేంద్ర కుమార్ రెడ్డి, మల్లం చంద్రమౌళిరెడ్డి, పాకాల ఎంపీపీ లోకనాథం, చెంగల్ రెడ్డి, నంగా నరేష్ రెడ్డి, కపిలేశ్వర రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, చెంచుమోహన్ యాదవ్, మొక్కల భారతి, నాగభూషణమ్మ, మన్నూరు లక్ష్మీ శివ, శెల్వం, శివశంకర్ రాజు, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, ఉమాపతి, సుధాయాదవ్, మస్తాన్, ఒంటి శివశంకర్ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, కోటీశ్వరరెడ్డి, దేవరాజులు రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజేష్, జోగి మోహన్ లతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవారి అన్న ప్రసాదం ట్రస్ట్ కు 10లక్షలు విరాళం



తిరుమల, ఆగస్ట్ 6,మనం న్యూస్:తిరుమల శ్రీవారి అన్న ప్రసాదం ట్రస్ట్ కు హైదరాబాదుకు చెందిన లీలా కుమార్ వెంకట్ నారాయణ కాజా అనే భక్తుడు 10లక్షలు విరాళం ఇచ్చారు. టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరికి 10 లక్షల చెక్కును అందజేశారు. దాత లీలా కుమార్ కు టిటిడి తరఫున అదనపు ఈఓ కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం

**చేనేతలకు అండగా ఏ.పీ.సియం చంద్రబాబు**

**నేటి నుంచి నేతన్నకు ఉచిత విద్యుత్ పథకం అమలు**

**125 కోట్లతో 50 వేగ మగ్గాలు,..50 వేల మరమగ్గాలకు లబ్ది**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



చిత్తూరు (ఢిల్లీ): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితోనే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఓ వైపు ఏపీ హక్కులు,ప్రయోజనాలు..., మరో వైపు చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి కావలసిన సంస్కరణల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు.

ఈ నేపథ్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు, చేనేతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏ.పీ సర్కార్ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్న దరిమిలా రాష్ట్ర ప్రభుత్వ కృషిని బుధవారం ఓ ప్రకటనలో కొనియాడారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ. ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇప్పటికే చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం.., నేటి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి.., నేతన్నలకు దన్నుగా నిలవనుందని చెప్పారు. అంతేకాకుండా మగ్గాలకు 200 యూనిట్లు.., మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ను అందించి వారి జీవితాలలో వెలుగులు నింపనుందని తెలియజేశారు. 125 కోట్ల రూపాయలు వెచ్చించి, ఉన్నత ఆశయంతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50 వేగ మగ్గాలు..,15 వేల మర మగ్గాల వారికి లబ్ది చేకూర్చనుందని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లో నిరుపేద లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారనీ చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనల నుంచి ఉద్భవించిన పి4 పథకానికి అత్యంత ఆదరణ లభించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ పథకానికి సంబంధించి సీఎం చంద్రబాబు ఇచ్చిన పిలుపుకు స్పందించి పలువురు ముందుకు రావడం ..,పి4 పథకం సామాజిక కోణాన్ని తెలియజేస్తోందన్నీ..,ప్రజలు ప్రశంసలందుకుంటోదన్నారు.



## షేక్ షాజహాన్ చికిత్స కోసం

## సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.70,000 మంజూరు

**అనారోగ్య బాధితులకు సీఎం సహాయ నిధి నుండి ఎల్వోసీ అందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి ఆగస్టు 6 మనం న్యూస్: చిన్నమండెం మండలం చెందిన షేక్ షాజహాన్ కు అత్యవసర వైద్య చికిత్స అవసరమైన నేపథ్యంలో, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో జగదీష్ న్యూరో కేర్ ఆసుపత్రిలో చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.70,000 మంజూరు చేయడం జరిగింది. చెక్కును బాధితుడి కుటుంబ సభ్యులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి షాజహాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## పంటపలపై గజరాజు ధ్వంసం

**దాదాపు 2. లక్షల రూపాయలుఆస్తి నష్టం**

**లబోదిమ్మని పోరుమని ఏడుస్తున్న రైతు లక్ష్మణ్**



బంగారుపాలెం ఆగస్టు 6 మనం న్యూస్. బంగారు పాళ్యం మండలంలోని కీరమంద గ్రామపంచాయతీ అటవీ చివరన మంగళవారం రాత్రి లక్ష్మణ్ రైతు పంట పొలాలపై గజరాజులు. దాదాపు 11 గజరాజులు పంటలను నష్టం చేసినట్లు తెలిపారు. లక్ష్మణ్ పంట వరి ఎకరా. వరికాసువు 1/2. బోరు. బోరు మోటర్ పైపులు.. షెడ్డు. నష్టమైనట్లు రైతు లక్ష్మణ్ తెలిపారు. నెలలో నాలుగు సార్లు లేదా ఐదు సార్లు. గజరాజులు పంటపొలపై ధ్వంసం చేస్తున్నాయి. ఎన్నిసార్లు ఫారెస్ట్ అధికారులకు ??తెలియజేసిన ఇదిగో వస్తం ఇదిగో వస్తాం అని నామమాత్రం రైతులకు తెలుపుతున్నారు గజరాజులు వలనపండించిన పంట చేతికి అందక రైతులు నష్టపోతున్నారు. రైతు లక్ష్మణ్ ఏడాది ఎంత కష్టపడి పండించిన పంట చేతికి అందే టైంలో పంటలను గజరాజులు ధ్వంసం చేసి నాశనం నష్టం చేస్తున్నది. రైతు అపోసప్పు చేసి పండించిన పంట చేతికి రాక బాధపడుతున్నాడు. ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం చేస్తే రైతు కోలుకొని అవకాశం ఉందని రైతు లక్ష్మణ్ తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం - సూపర్వైజర్ సుహాసిని

**వారోత్సవాలతో విస్తృత అవగాహనలు కల్పిస్తున్న వైనం**



చిన్నగొట్టిగల్లు ఆగస్టు 6 మనం న్యూస్: పోషకాలు పుష్కలంగా ఉన్న తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని ఐసిడిఎస్ చిన్నగొట్టిగల్లు మండల సూపర్వైజర్ సుహాసిని తెలిపారు. బుధవారం సూపర్వైజర్ సుహాసిని ఆధ్వర్యంలో నలప రెడ్డి గారి పల్లి అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ తల్లి ముర్రు పాలల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే ఔషధ గుణాలు ఉంటాయన్నారు. నవజాత శిశువు పుట్టిన అరగంటలోపే తల్లి తప్పనిసరిగా బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని కోరారు. తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల వారి మధ్య మంచి అనుబంధం ఏర్పడుతుందన్నారు. హెల్త్ సూపర్వైజర్ వసంత కుమారి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు టీకా వంటిదన్నారు. పోత పాలు పట్టించడం వల్ల బిడ్డ అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. పోత పాలు వద్దు -తల్లిపాలే ముద్దు అనే నినాదంతో బిడ్డ తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7 తేదీ వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలను ఆయా అంగన్వాడీ కేంద్రాలల్లో యుద్ధప్రాతిపదికన జరిపి,తల్లిపాల ప్రాధాన్యతను గురించి అంగన్వాడి సిబ్బంది చేత,తల్లులుకు ప్రసార మద్యమాల రోల్స్ ద్వారా విస్తృత అవగాహన కల్పించడంలో సూపర్వైజర్ సుహాసిని అందించిన సేవలు బేషుగ్గా ఉన్నాయని పలువురు బిడ్డ తల్లులు కొనియాడడం విశేషం. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్త యల్లమ్మ , ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..

ఈ ం లో జు చిత్తూరు




నియోజకవర్గం కార్పొరేషన్ పరిధిలోని 43%తీం% వార్డు రాముల గుడి వీధి లో జరిగిన కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంసీ విజయానంద రెడ్డి గారు పాల్గొనారు,అలానే నాయకుల సమక్షంలో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కేపీ శ్రీధర్ గారు, నగర ఉపాధ్యక్షులు నౌషద్ గారు, జిల్లా వైఎస్ఆర్టీసీ అధ్యక్షులు చాంద్ బాషా గారు, రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి గాయత్రి దేవి గారు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు హరీష రెడ్డి, నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షురాలు కౌసర్ జహాన్, కార్పొరేటర్ చల్లముత్తు, సీతాపతి, వెంకటేష్, భువన్, మల్లీ ఆచారి, మురగదాస్, విజయ రెడ్డి, ధనంజయ రెడ్డి, పిచాండి, భరద్వాజ్ స్వామి, చిట్టిబాబు ఆచారి, నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు..

## బిజెపి చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు గా దండు కిషోర్ కుమార్

**జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తానంటూ దండు వెల్లడి**

**దండు కిషోర్ కుమార్ కు వెల్లువెత్తిన అభినందనలు**



చిన్నగొట్టిగల్లు ఆగస్టు 6 మనం న్యూస్: భారత జనతా పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులుగా దండు కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు. బుధవారం తిరుపతి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దండు కిషోర్ కుమార్ ను చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షులు గా ఎన్నుకున్నట్లుగా ఉత్తర్వుల ద్వారా ప్రకటించారు. ఈ సందర్భంగా దండు కిషోర్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిజేపి పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలు, అధిష్టానం తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తూ,చిన్నగొట్టిగల్లు మండలంలో క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేస్తానని వెల్లడించారు. అనంతరం బిజెపి యువజన రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాయల్,జిల్లా కార్యదర్శి నరేష్ లు మండలంలో సహచర బంధుమిత్రులు పార్టీ కార్యకర్తలు స్నేహితులు అభిమానులు దండు కిషోర్ కుమార్ కు తమ అభినందనలు తెలియజేశారు.

## 101 కొబరికాయలతో ప్రత్యేక పూజలు



మనం న్యూస్ సదుం ఆగస్టు 6: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని పలమంద, ఊటుపల్లి, చింతలవారిపల్లి గ్రామాలలో బుధవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ రెడీప్ప రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈకార్యక్రమంలో రాజాం పేట ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి త్వరగా కడిగిన ముత్యం వలే బయటకు రావాలని ముందుగా పెద్దురు అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు గ్రామాలలో టీడీపీ ప్రభుత్వం వైపాల్యాలను ప్రజలకు తెలియజేశారు అనంతరం శివాలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టి స్వామివారికి జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజాలు చేసారు ఆలయ సిబంది వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు తీర్థ ప్రసాదలు అందజేశారు అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పరామవధిగా ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్న మిథున్ రెడ్డిని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం బాధాకరం అన్నారు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనా పెట్టి ప్రజల దృష్టి మల్లించడానికి అక్రమ అరెస్టులు చేసుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటస్వామి, వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి,సర్పంచ్ లు మనోహార్ రెడ్డి,ఎంపీటీసీ మల్లికార్జున,జిల్లా ఐటి వింగ్ కన్వీనర్ ప్రకాష్ రెడ్డి నాయకులు, శివారెడ్డి, అన్నారెడ్డి, పుట్టరాజు,సీతా పతి, రవికుమార్ రెడ్డి,యల్లా రెడ్డి,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు



## సూపర్ సిక్స్ పేరుతో నిలువునా మోసం

తంబళ్లపల్లె మనం న్యూస్: ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మహిళలో ప్రజలు ఆవేదం ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గోపి దీన్నే పరసోపు పంచాయతీలలో బుధవారం ఇంటింటికి వైయస్ ఆర్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి క్యూఆర్ కోడ్ కరా పత్రాలను పంచుతూ ప్రజలారా అభిప్రాయాలను సేకరించారు.వైయస్ జగన్ పాలనలో అభివృద్ధి సంక్షేమం జోడెద్దుల బండిలా పరుగులు పెట్టిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పూసే లేదని సంక్షేమం కాన రాలేదంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేసి చెరగని ముద్ర వేసుకున్నారు. ప్రతి పల్లెకు తారు సిమెంట్ రోడ్లు మౌలిక వసతులు దేవాలయాల అభివృద్ధి ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టి న తీరు నేటికీ ప్రజలు ప్రజలందరికీ కళ్ళకు కనిపిస్తున్నాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పైన కావస్తున్నా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి సంక్షేమం కానరావడం లేదన్నారు . ఎప్పుడు టీవీలలో పత్రికలలో గొప్పలు చెప్పుకోవడాలే తప్ప ఆచరణలో శూన్యం ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు నాయకులు శ్రీనివాసులు వైస్ ఎంపీపీ కరీం, కోటిరెడ్డి, కిషోర్ రెడ్డి, నారాయణరెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి గురువిరెడ్డి, ఆనంద రెడ్డి, రామ్మూర్తి, తాళ్ల చంద్రశేఖర్, పద్మనాభరెడ్డి, మధు, శేఖర్ రెడ్డి, రాజేష్, చిన్న రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడి**

**హార్సిలీహిల్స్ నందు పలు సుందరీకరణ పనులు ప్రారంభం**

**ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరిక**






బి.కొత్తకోట ఆగస్ట్ 6 మనం న్యూస్ : పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆంధ్ర ఊటీ,పేదల ఊటీగా ప్రసిద్ధిగాంచిన హార్సిలీహిల్స్ నందు పలు సుందరీకరణ పనులను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.బుధవారం బి.కొత్తకోట పరిధిలోని ఆంధ్ర ఊటీగా పిలువబడి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ లో పలు సుందరీకరణ పనులలో భాగంగా వెల్కమ్ టు హార్సిలీ హిల్స్ బోర్డును,హరిత హెటల్ ఎదురుగా ఉన్నటువంటి కూడలిలో వాటర్ ఫౌంటెన్ ను,రెవెన్యూ శాఖ సహకారంతో హెటల్ బ్రీజోరా కలెక్టర్ ప్రారంభోత్సవం చేసి వినాయక స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ లోని ప్రధాన కూడళ్లలోని పలు సుందరీకరణ చేసిన పనులను పరిశీలించారు.హార్సిలీహిల్స్ లో పర్యాటకులను ఆకర్షించేందుకు వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు.హార్సిలీహిల్స్ పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య పనులకు సంబంధించి ఏజెన్సీల ద్వారా కొత్తగా పారిశుద్ధ్య కార్మికులను త్వరలో ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు.పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీ గార్డులను నియమించడం జరుగుతుందని,అలాగే పర్యాటక కేంద్రం నందు మద్యం,మత్తు పదార్థాలు సేవించి,ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పర్యాటకులకు ఇబ్బందులు కలగచేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.పర్యాటకులకు భద్రత కల్పించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు.ఈ పర్యటనలో గాలిబండ వద్ద ఏర్పాటు చేసిన ఐ లవ్ యు హార్సిలీహిల్స్ బోర్డు ఏర్పాటును,హార్సిలీహిల్స్ నందు ఏర్పాటు చేసిన స్తూపాన్ని ఆధునీకరణ పనులను,జిడ్డు కృష్ణమూర్తి కూడలి,వివేకానంద విగ్రహాలకు ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను పరిశీలించారు.అనంతరం అధికారులకు పర్యాటకులను ఆకర్షించేందుకు,పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టరుతోపాటు తహసిల్దార్ బావా జాన్,ఎంపీడీవో కృష్ణవేణి,సిబ్బంది మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ ఏకగ్రీవం

**ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సినప్ప నుండి నియామక పత్రాన్ని అందుకున సతీష్ కుమార్**




తిరుపతిటౌన్, ఆగస్ట్ 6,మనం న్యూస్: భారతీయ మజ్దూర్ సంఘం ( బి ఎం ఎస్ ) తిరుపతి జిల్లా అధ్యక్షులుగా లేట్ ఆకుల సుబ్రహ్మణ్యం కుమారుడు ఆకుల సతీష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సీనప్ప చేతుల మీదుగా ఆకుల సతీష్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. స్థానిక గాంధీ రోడ్ లోని బి ఎం ఎస్ తిరుపతి జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన బి ఎం ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆకుల సతీష్ కుమార్ మాట్లాడుతూ, కార్మికుల ప్రశ్నించే గొంతు బి ఎం ఎస్ అన్నారు. 1955లో ఒక సాధారణంగా ఉన్న సంఘం నేడు రెండు కోట్ల మంది పైగా కార్మికులు సభ్యులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తనను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కార్మికుల కష్టనష్టాలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు సంఘం బలోపేతానికి సైనికుల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బి ఎం ఎస్ అనేది పార్టీలకు అతీతంగా పనిచేసే సమస్తాన్ని తెలియజేశారు. కార్మికుడు పనికి తగిన ఫలితాన్ని అందజేసే విధంగా బిఎంఎస్ ముందుకు వెళుతుందన్నారు. గత 70 సంవత్సరాలుగా బిఎంఎస్ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్మికులకు అండగా బిఎంఎస్ పనిచేస్తుందని ఆ దిశగా జిల్లా కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సీనప్ప మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ ఎంప్లాయిలుగా చేయడమే బి ఎం ఎస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా నూతన కమిటీ సభ్యులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామిడి పంట పొలంలో ఆవులు గొర్రెలు మేకలు వదిలినందుకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..



చంద్రగిరి ఆగస్టు 6 మనం న్యూస్ :చంద్రగిరి పాతపేట రెడ్డివీధి చెందిన వై.చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా పత్రిక ముఖంగా మాట్లాడుతూ మాకు దోర్నా కంబాల పంచాయతీ బోనం కాలవ ఎస్టీ కాలనీ సమీపంలో వ్యవసాయ భూమి కలదు. మా భూమి తో పాటు చుట్టుపక్కల రైతులకు మామిడి మొక్కలు, వరి, వేరుశనగ పంటలు ఉండటంతో పాటు కొంతమంది రైతులు ఇటుక తయారీ బట్టీలను నిర్వహిస్తూ పంటలు పండించుకుంటున్నారు. రాయలపురం గ్రామానికి చెందిన పైడిపాటి వెంకటస్వామి అలియాస్ బురాన్ కుమారుడు మహేష్-35 సం.లు, మరియు అతని కుటుంబ సభ్యులు మహిళలు తమకు గల ఆవులు మేకలు గొర్రెల గుంపు ను దగ్గర ఉండి అడివిలోకి తీసుకెళ్లి మేపుకొని వెళ్ళవలసి ఉండగా మా పొలంలో వారం క్రితం మేము నాటిన లేత మామిడి చెట్లను మేపి నష్టం కలిగించడమే కాకుండా చుట్టుపక్కల రైతుల పంట పొలాలను తొక్కటం పేద రైతులు తాము తయారు చేస్తున్న ఇటుక బట్టి మైదానంలోని పచ్చి ఇటుకురాళ్ళను తొక్కి అందరికీ నష్టం కలిగే రీతిలో వ్యవహరిస్తున్నాడు.గతంలో ఇదే తరహాలో మేము నాటిన మామిడి మొక్కలను పై కనిన మహేష్ తన పశువులను తోలి మేపి నష్టం కలిగించాడు. గత అనేక సంవత్సరాలు నుండి పైకనిన మహేష్, అతని కుటుంబ సభ్యులు ఇదే తరహాలో తమకు చెందిన పశువులను రైతుల పంట పొలాల వైపు తొలి వారికి నష్టం కలిగిస్తున్నారు. అయ్యా మీ పశువులను ఇలా రైతుల పొలాల్లోకి వదిలి నష్టపరిస్తే ఎలా అని అడగగా మహేష్ అతను కుటుంబ సభ్యులు, మహిళలు ఏమాత్రం స్పందించక మేము అడివిలోకి వెళ్లే సమయంలో మీ పొలాలలో పడతాయి అవి అంతే మీ వల్ల అయింది చేసుకోండి మీకు దిక్కున చోట చెప్పుకోండి అంటూ మాపై ఎదురుదాడికి దిగుతున్నారు. పెద్దలు విచారించి నాకు సహాయం చేయవలసిందిగా కోరారు.

## అప్పా 6 వ వార్షిక కాన్ఫరెన్స్

**అసోసియేషన్ ఆఫ్ పలమనాలజిస్ట్ ఆఫ్ సీమాంధ్ర (అప్పా) 2025: డాక్టర్ ప్రేమానంద్, డాక్టర్. సుబ్బారావు**



తిరుపతి ప్రెస్ క్లబ్ ఆగస్టు 6 మనం న్యూస్ : అప్పా 6 వ వార్షిక కాన్ఫరెన్స్ ను ఈనెల 9 10 తేదీలలో నిర్వహిస్తున్నామని అసోసియేషన్ ఆఫ్ పలమనాలజిస్ట్ ఆఫ్ సీమాంధ్ర అప్పా డాక్టర్ ప్రేమానంద్, డాక్టర్. సుబ్బారావు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రేమానంద్ , డాక్టర్. సుబ్బారావు లు మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ పలమనాలజిస్ట్ ఆఫ్ సీమాంధ్ర (అప్పా) 2025 6వ వార్షిక కాన్ఫరెన్స్ ను తిరుపతి-కరకంబాడి మార్గంలోని ఆశా కన్వెన్షన్ సెంటర్ లో ఈనెల 9 నుండి 10 తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వార్షిక కాన్ఫరెన్స్ లోనేడు వైద్య విధానంలో వస్తున్న మార్పులను అనుగుణంగా రోగులకు చికిత్స అందించాలని పల్మనాలజీ విభాగంలో కొత్తగా వచ్చే వారిలో నూతన వరవడితో కూడిన ఆలోచనలను మరింతగా ప్రోత్సహించడానికి, నూతన వైద్య విధానం పల్మనాలజీ విభాగానికి సంబంధించి పరిశోధనలను పెంపొందించడానికి ఈ కాన్ఫరెన్స్ లో ఎంపిక చేసి వారికి నగదు బహుమతిని అందించనున్నమన్నారు. 8వ తేదీ ఎస్వీ మెడికల్ కళాశాలలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. అప్పా రాబోయే రోజుల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలతో పాటుగా ప్రభుత్వానికి పల్మనాలజీ విభాగానికి సంబంధించి పలు సూచనలు చేయనున్నమన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకంతో ఇప్పటికే టీబి చాలావరకు తగ్గుముఖం పట్టిందన్నారు. ఈ సందర్భంగా వార్షిక కాన్ఫరెన్స్ కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రేమానంద్ తో కాన్ఫరెన్స్ సెక్రటరీ సుబ్బారావు, యంగ్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ భరత్ పాల్గొన్నారు.

# తిరుపతిలో జరిగే సారథ్యం సభను విజయవంతం చేద్దాం

**కోలా ఆనంద్**




శ్రీకాళహస్తి, ఆగస్టు 5, మనం న్యూస్:ఆగస్టు 12వ తేదీన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నిర్వహించే సారథ్యం ర్యాలీ,బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ పిలుపునిచ్చారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి సరస్వతి ఆడిటోరియం నందు బుధవారం నియోజకవర్గ బీజేపీ కార్యకర్తలు,నాయకులు,బూత్ కమిటీ సభ్యులతో సారథ్యం ర్యాలీ విజయవంతం చేయాలని విస్తృత స్థాయి సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ, శక్తీ కేంద్రాల కమిటీలు, వివిధ మోర్చాల కమిటీలు, మండల కమిటీలు, మండల ఇంచార్జీలు,జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆగస్టు 12వ తేదీన తిరుపతిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నిర్వహించే భారీ ర్యాలీ మరియు సభను విజయవంతం చేయాలని నాయకులను కోరారు.తిరుపతిలో జరుగు సారథ్యం సభలో బిజెపి నాయకులంతా పాల్గొని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు ప్రజా ప్రతినిధుల్లా తీర్చిదిద్దే విధంగా ఈ సభలు దోహదపడతాయని అశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు తిరుపతిలో జరిగే భారీ ర్యాలీని,సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సభ్యురాలు శ్రీమతి కండ్రిగ ఉమ, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, స్పోక్స్ పర్సన్ కొండేటి గోపాల్, మండల ఇంచార్జీలు తలారి నాదముని రెడ్డి, ఎం వి ఎస్ ప్రసాద్, అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, ఆర్. హరీష్ రెడ్డి, తిరుమలశెట్టి నరేష్ మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30 పడకల ఆసుపత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్



కలికిరి ఆగస్టు 6 మనం న్యూస్ :కలికిరి లో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ని బుధవారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయన కు టీడీపీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు, పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. రిబ్బన్ కత్తిరించి ఆసుపత్రి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి దివంగత నల్లారి అమరనాథరెడ్డి మొట్టమొదటగా కలికిరి లో ప్రభుత్వ ఆసుపత్రి ని స్థాపించారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం లో ఆసుపత్రి లో డాక్టర్ ల కొరత తో పాటు మందుల కొరత తో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఆసుపత్రి మౌళిక సదుపాయాల పై దృష్టి సారించామని అన్నారు. ప్రతి విభాగానికి ఒక డాక్టరు ను నియమించడం జరిగిందని తెలిపారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వయసు తో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె పోటు వచ్చి మృత్యువాత పడుతున్నారని తెలిపారు. గుండెపోటు లక్షణాలు కలిగిన వారికి 50 వేల రూపాయల విలువ గల ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. అకస్మాత్తుగా గుండె నొప్పి రావడం, చమటలు పట్టడం, అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆసుపత్రి లో పరీక్ష లు నిర్వహించి ఇంజక్షన్ వేస్తారని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి గా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, నల్లారి లక్ష్మీకర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్, ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ లేపాక్షి అస్లాం, ఏఎంసీ చైర్మన్ మాలతీ, మండల పార్టీ అధ్యక్షుడు షేక్ నిజాముద్దీన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి యువ నేత రెడ్డి వారి యోగేష్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు వాసునూరి చంద్రశేఖర్, యల్లంపల్లి సహదేవరెడ్డి, వెంకటనారాయణ రెడ్డి, నాగభూషణం రెడ్డి, మునాఫ్, మానేరు, వైజాగ్ భాష, ముఖ్య నేతలు, కార్యకర్తలు, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్

**రాష్ట్ర కార్యదర్శి శీనప్ప చేతులతో నియామక పత్రం**




తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్ : భారతీయ మజ్దూర్ సంఘం ( బి ఎం ఎస్ ) తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సీనప్ప చేతుల మీదుగా ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. స్థానిక గాంధీ రోడ్ లోని బి ఎం ఎస్ తిరుపతి జిల్లా కార్యాలయంలో ఆ సంఘం జిల్లా నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన బి ఎం ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం సతీష్ కుమార్ మాట్లాడారు. కార్మికుల ప్రశ్నించే గొంతు బి ఎం ఎస్ అన్నారు. 1955లో ఒక సాధారణంగా ఉన్న సంఘం నేడు రెండు కోట్ల మంది పైగా కార్మికులు సభ్యులుగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. తనను జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కార్మికుల కష్టనష్టాలపై నిరంతరం పోరాటాలు చేయడంతో పాటు సంఘం బలోపేతానికి సైనికునుల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బి ఎం ఎస్ అనేది పార్టీలకు అతీతంగా పనిచేసే సమస్తాన్ని తెలియజేశారు. కార్మికుడు పనికి తగిన ఫలితాన్ని అందజేసే విధంగా బిఎంఎస్ ముందుకు వెళుతుందన్నారు. గత 70 సంవత్సరాలుగా బిఎంఎస్ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్మికులకు అండగా బిఎంఎస్ పనిచేస్తుందని ఆ దిశగా జిల్లా కమిటీ నూతన కార్యవర్గ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి సీనప్ప మాట్లాడుతూ కార్మికులను పర్మినెంట్ ఎంప్లాయిలుగా చేయడమే బి ఎం ఎస్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా నూతన కమిటీ సభ్యులు, నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్. పి. డబ్ల్యూ లో “ఏ. ఐ. ఎసన్షియల్స్” అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాపు







తిరుపతి విద్య ఆగస్టు 6 మనం న్యూస్ : శ్రీ పద్మావతి మహిళ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగం, ఐ ఐ సి, ఐ క్యు ఏ సి మరియు అనుదీప్ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో “ గూగుల్ ఏ ఐ ఎసన్షియల్స్” అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాపును ఘనంగా ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. తిరుమల నారాయణమ్మ అధ్యక్షత వహించారు, వారు మాట్లాడుతూ ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ చాలా శక్తివంతమైంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విద్య, ఆరోగ్య, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, బ్యాంకు, రోబోలు, ఆర్థిక రంగాలలో ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థినులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా శ్రీ సి సుబ్రహ్మణ్య రెడ్డి, సీనియర్ టెక్నికల్ ట్రైనర్, అనుదీప్ ఫౌండేషన్, తిరుపతి వారు మాట్లాడుతూ ట్రాన్స్ పోర్టేషన్, ఫైనాన్స్, హెల్త్, ఎంటర్టైన్మెంట్, ఆటో రిపీటివ్ టాస్కులు మొదలైన వాటికి ఉపయోగపడుతుందన్నారు. మనుషుల ప్రమేయం లేకుండా ఏ ఐ (%రూ×%) ద్వారా పనులను పూర్తి చేసుకోవడానికి సహాయపడుతుంది, మనల్ని మనం సృజనాత్మకంగా అభివృద్ధి పరచుకోవచ్చునని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి మరియు ఐ ఐ సి కో ఆర్డినేటర్ డాక్టర్ కె. ఉమారాణి మాట్లాడుతూ భవిష్యత్తును సంరక్షించుకోవడానికి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దోహదపడుతుంది, విద్యార్థినులకు అవగాహన కలిగించడం వల్ల టెక్నాలజీ పరంగా పురోభివృద్ధిని సాధించడానికి వీలు కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్. భద్రమణి, డాక్టర్. విద్యుల్లత, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్. భారతి, జ్ఞాన ప్రసూన, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్. బాలకృష్ణ ప్రియ, భారతి, సంఘమిత్ర, గిరీష్ కుమార్ వారి బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# భళారే సిత్రం సినిమా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్.



కలికిరి ఆగస్టు 6 మనం న్యూస్ :కలికిరి పట్టణానికి చెందిన ఎల్.ఐ.సీ ఏజెంట్ చిలిమి రసూల్ సాహెబ్ కుమారుడు చిలిమి అస్లాం (పండు) సినిమా హీరో గా అరంగేట్రం చేయబోతున్నాడు. పండు మొదటి సారి హీరోగా నటించిన భళారే సిత్రం ఈ నెల 8 వ తేదీ శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా రిలీజ్ కు సిద్ధమైంది. భళారే సిత్రం పోస్టర్ ను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి బుధవారం కలికిరి లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలిమి అస్లాం (పండు) హీరో కావడం కలికిరి ప్రజలందరికీ గర్వకారణమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ భళారే సిత్రం సినిమాను వీక్షించాలని కోరారు. పండు హీరో గా సినిమా ఇండస్ట్రీలో మంచి పేరు సంపాదించాలని దీవించారు. ఈ సినిమా కలికిరి ఆర్. ఎన్.ఆర్ ఏసీ థియేటర్ లో శుక్రవారం విడుదల కానుంది. పండు మాట్లాడుతూ తన అభిమాన నాయకుడు తను హీరోగా నటించిన సినిమా పోస్టర్ ను ఆవిష్కరించడం అమితానందంగా ఉందని అన్నారు. ఆయన ఆశీస్సులతో ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యం

**చేనేతలకు అండగా ఏ.పీ.సియం చంద్రబాబు**

**నేటి నుంచి నేతన్నకు ఉచిత విద్యుత్ పథకం అమలు**

**125 కోట్లతో 50 వేగ మగ్గాలు,..50 వేల మరమగ్గాలకు లబ్ది**

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, మరియు సంక్షేమం కోసం చిత్తశుద్ధితోనే పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలోనే సామాజిక న్యాయం సాధ్యం: గాజుల ఖాదర్బాషా**



రాయచోటి ఆగస్టు 6 మనం న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికల హామీ మేరకు, చేనేతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని, ఏ.పీ సర్కార్ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయనున్న దరిమిలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషికి దర్పణం అని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.... బుధవారం నాడు గాజుల ఖాదర్ బాషా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశ్వసనీయతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఇప్పటికే చేనేతల అభ్యున్నతికి పాటు పడుతున్న కూటమి ప్రభుత్వం.., నేటి నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు పరచి.., నేతన్నలకు దన్నుగా నిలవనుందని చెప్పారు. అంతేకాకుండా మగ్గాలకు 200 యూనిట్లు.., మరమగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ను అందించి వారి జీవితాలలో వెలుగులు చంద్రబాబు నాయుడు నింపుతున్నారని తెలియజేశారు. 125 కోట్ల రూపాయలు వెచ్చించి, ఉన్నత ఆశయంతో అమలు పరస్తున్న ఈ పథకం ద్వారా 50 వేగ మగ్గాలు..,15 వేల మర మగ్గాల వారికి లబ్ది చేకూర్చనుందని గాజుల ఖాదర్బాషా వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లో నిరుపేద లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు రాత్రింప గల్లు నిరంతర శ్రామికునిగా కష్టపడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆలోచనల నుంచి ఉద్భవించిన పి4 పథకానికి అత్యంత ఆదరణ లభిస్తుందన్నారు ఈ పథకానికి సంబంధించ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుకు స్పందించి పలువురు ముందుకు రావడం ..,పి4 పథకం సామాజిక కోణాన్ని తెలియజేస్తోందన్నీ..,ప్రజలు ప్రశంసలందుకుంటోదన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శివారెడ్డి గంగాధర్ రెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## స్కూల్ విలీనంపై వేదం గ్రామస్తులు ఆందోళన

శ్రీకాళహస్తి, ఆగస్టు 6, మనం న్యూస్:శ్రీకాళహస్తి మండలం, వేదం గ్రామంలోని పెద్దమిట్ట కండ్రిక ప్రాథమిక పాఠశాలను మూసివేయడంపై గ్రామస్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 20 మందికి పైగా విద్యార్థులు ఈ పాఠశాలకు వెళు న్నారు. పాఠశాలను మూసివేయడం వలన తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపించాల్సి వస్తుందని, ఇది తమకు చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ మండల విద్యాధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి తెరవాలని వారు డిమాండ్ చేశారు.ప్రస్తుతం పాఠశాల మూసివేయడం వలన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలను పునఃప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంఈఓ భువనేశ్వరికి వినతిపత్రం అందజేసిన వారిలో పాఠశాల ఛైర్మన్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.పాఠశాలను మూసివేయడానికి గల కారణాలను అధికారులు స్పష్టంగా తెలపలేదని, తమ పిల్లల చదువుకు భంగం కలగకుండా చూడాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.పాఠశాల పునఃప్రారంభం అయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.ప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్



శ్రీ పద్మావతి బాలికలు ఉన్నత పాఠశాలలను తిరుపతి జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గౌరీ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీసి, భవిత పాఠశాలను, పీఎం శ్రీ పాఠశాల సదుపాయాలను మరియు అభివృద్ధి పనులను పరిశీలించారు. కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసుకోవాలని కోరారు, సెటిల్ బ్యాట్మెంట్ కాంక్రీట్ కోర్టు, హై జంప్, లాంగ్ జంప్, బిట్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, టెన్నిస్ కోర్టు, త్రో బాల్ కోర్టు, ఆటలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, మరియు పాఠశాలను బ్యూటిఫికేషన్గా చేయాలని కోరారు, అనంతరం విద్యార్థులకు అందించినటువంటి విద్యార్థి మిత్ర కిట్లకు సంబంధించి నాణ్యతను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను పరిశీలించారు . అనంతరం పదవ తరగతి విద్యార్థుల తో మాట్లాడుతూ రాబోవు పబ్లిక్ పరీక్షలందు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా గౌరవ ఏపీసి వారి వెంట జిల్లా సమగ్ర శిక్ష అధికారులు సుధాకర్ నాయుడు మరియు చంద్రశేఖర్ నాయుడు రావడం జరిగింది .ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిణి ఎస్. లలిత కుమారి మరియు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్

**లోక్‌సభలో ప్రశ్నించిన ఎంపీ గురుమూర్తి**



తిరుపతి ఆగస్టు 6 మనం న్యూస్ : తిరుపతిలో సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినప్పటికీ ఇంత వరకు ప్రారంభించని విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.దాదాపు ఏడాది క్రితం ప్రకటించిన ఈ కేంద్రం సిబ్బంది నియామకం ఆలస్యం వల్ల ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. నిర్వాహక లోపాల వల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య సేవలు అందకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో నియామకాలు జరిగేలోగా తాత్కాలిక ఒప్పంద సిబ్బంది ద్వారా తిరుపతి సిజిహెచ్ఎస్ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. అదేవిధంగా తిరుపతి జిల్లా శ్రీసిటీ, నెల్లూరులో ప్రతిపాదిత 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రులు కూడా ఇప్పటివరకు భూమిపూజ స్థాయికి కూడా రాలేదని చెప్పారు. కేంద్రం నుండి మంజూరు అయినప్పటికీ నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభం కాలేదని విమర్శించారు. తిరుపతి జిల్లాలో సత్యవేడు, తిరుమల, నాయుడుపేట, వరదయ్యపాళెం నెల్లూరు జిల్లా ముత్తుకూరుల్లో ఈఎస్ఐ డిస్పెన్సరీలు ఇప్పటికీ ప్రారంభనికి నోచుకోలేదని, వాటి ప్రారంభం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పేద, మధ్య తరగతి కార్మికులు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ అందించే ఈ సౌకర్యాలు ఆలస్యంగా రావడం బాధాకరమని పేర్కొన్నారు.

## వెదురుకుప్పం మండల సింగిల్ విండో అధ్యక్షుడిగాబోడి రెడ్డి సుధాకర్ రెడ్డి



వెదురు కుప్పం మనం న్యూస్ ఆగస్టు 6 :వెదురుకుప్పం మండలం సింగిల్ విండో అధ్యక్షుడిగా ప్రభుత్వం బోడి రెడ్డి సుధాకర్ రెడ్డిని నియమించింది అదేవిధంగా డైరెక్టర్లుగా బి ఎం రవి, మనోహర్ నాయుడు నియమించారు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో యూనిట్ ఇన్చార్జిగా, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు పార్టీ గుర్తించి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సలహా మేరకు తనకు ఈ పదవి వచ్చిందని బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి తెలియజేశారు ఈ సింగల్ విండో పదవి కి న్యాయం చేస్తానని రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి నియామకం పట్ల తెలుగు తమ్ముళ్లు హర్షం వ్యక్తం చేశారు వెదురుకుప్ప%శీ% మండలంలో రెడ్డి సామాజిక వర్గానికి ఈ పదవి రావడం పట్ల ఆ సామాజిక వర్గ నేతలు హర్షం వ్యక్తం చేశారు .

## కొండమూల ఆంజనేయ స్వామి గుడికి మైక్ సెట్ ను బహుమతిగా ఇచ్చిన మండిపల్లి హరితమ్మ..



చిన్నమండెం, ఆగస్ట్ 06, మనం న్యూస్: బుధవారం రోజు ఉదయం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామం, కొండమూల రోడ్డు దగ్గర వెలిసినటువంటి శ్రీ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయమునకు శ్రావణమాసాలు సందర్భంగా స్వామివారికి మైక్ సెట్ ను బహుమతిగా ఆలయ పూజారికి అందించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ..

